నేటి నుంచి కుల గణన

శ్రీకాకుళం అర్బన్ : జిల్లాలో అన్ని కులాల వారి సంఖ్యను ఈనెల 19వ తేదీ నుంచి లెక్కించనున్నట్లు ఇన్‌ఛార్జి కలెక్టర్ ఎం.నవీన్ ఒక ప్రకటనలో తెలిపారు. కుల గణన తర్వాత ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించవచ్చని తెలిపారు. కుల గణన ఈనెల 28వ తేదీ వరకు కొనసాగనుందని, గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ఇళ్ల వద్దకు వెళ్లి ప్రత్యేకంగా రూపొందించిన యాప్ ద్వారా వారి వివరాలను సేకరిస్తారని పేర్కొన్నారు. కుల గణనపై ప్రజాప్రతినిధులు, సంబంధిత కుల సంఘాల నాయకులు ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. కుల గణనలో నమోదు కాని వారు ఈనెల 29 నుంచి ఫిబ్రవరి రెండో తేదీ వరకు సంబంధిత గ్రామ, వార్డు సచివాలయాల్లో నమోదు చేసుకోవాలని సూచించారు. అనంతరం ఆయా సచివాలయ పరిధిలో 10 శాతం ఇళ్లల్లో రీ వెరిఫికేషన్ చేసి గణన వివరాలను ఫిబ్రవరి 15 వరకు సరిపోల్చి చూస్తామని తెలిపారు.

పండగ కిక్కు

- తెగ తాగిన మందుబాబులు
- నాలుగు రోజుల్లో రూ.33.82 కోట్ల ఆదాయం
- గతేడాదితో పోలిస్తే రూ.1.46 కోట్ల పెరుగుదల
- గ్రామీణ ప్రాంతాల్లో రికార్డు స్థాయిలో అమ్మకాలు

జిల్లాలో సంక్రాంతి పండగ వేళ మద్యం ఏరులై పారింది. పండగ రోజుల్లో ఈ ఏడాది రికార్డు స్థాయిలో మద్యం అమ్మకాలు సాగాయి. పండగ రోజులు మద్యం దుకాణాలు కళకళలాడాయి. వారంతో సంబంధం లేకుండా మద్యం ప్రియులు తెగ తాగారు. ఈనెల 14 నుంచి 17వ తేదీ వరకు సాగిన విక్రయాలతో ప్రభుత్వానికి భారీగా ఆదాయం సమకూరింది. గతేడాదితో పోలిస్తే రూ.కోట్లు అదనంగా ప్రభుత్వ ఖజానాకు చేరింది. బెల్టుషాపులు లేవని ప్రభుత్వం చెప్తున్నా, ప్రభుత్వానికి ఈ సంవత్సరం ఆదాయం పెరగడంలో వాటి పాత్రే ఉందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇదీ గాక మద్యం పెంపు కోసం స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం చేపట్టిన చర్యలూ మద్యం అమ్మకాల పెరుగుదలకు దోహదపడిందన్న అభిప్రాయం వినిపిస్తోంది.

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో 193 మద్యం దుకాణాలు, 23 బార్ అండ్ రెస్టారెంట్లు నడుస్తున్నాయి. సంక్రాంతి పండగ కావడంతో ఈనెల 14వ తేదీ నుంచే మద్యం విక్రయాలు ఊపందుకున్నాయి. 17వ తేదీ వరకు మద్యం అమ్మకాలు ఆ జోరు కొనసాగింది. నాలుగు రోజుల్లో మొత్తం రూ.33,82,07,210 మేర అమ్మకాలు సాగినట్లు ఎక్సైజ్‌శాఖ అధికారులు వెల్లడించారు. గతేడాది ఇదే సమయానికి రూ.32,35,43,460 మేర అమ్మకాలు సాగాయి. గతేడాదితో పోలిస్తే రూ.1,46,63,750 మేర పెరిగింది. నాలుగు రోజుల్లో ఈనెల 16న కనుమ రోజు అత్యధికంగా రూ.9.22 కోట్ల మేర ఆదాయం సమకూరింది. మద్యం అమ్మకాలు పరిశీలిస్తే, ఈనెల 14న 9,983 కేసుల లిక్కర్, 3,390 కేసుల బీరు అమ్మకాలు సాగాయి. 15న 9,763 కేసుల లిక్కర్, 4,234 కేసుల బీరు అమ్మారు. కనుమ రోజున 9,559 కేసుల లిక్కరు, 5,283 కేసుల బీరు విక్రయించారు. ముక్కనుమ రోజైన 17న 7,496 కేసుల లిక్కరు, 3,075 కేసుల బీరు అమ్మారు.

పిన్నింటిపేటలో అత్యధికంగా అమ్మకాలు

పండగ సీజన్‌లో ఈ ఏడాది గ్రామీణ ప్రాంతాల్లో అమ్మకాలు ఎక్కువగా సాగినట్లు తెలుస్తోంది. వలసలు వెళ్లిన వారంతా పండగకు సొంత గ్రామాలకు రావడంతో అక్కడ మద్యం అమ్మకాలు అధికంగా సాగినట్లు అధికారులు అభిప్రాయపడుతున్నారు. పోలాకి మండలం పిన్నింటిపేటలో కనుమ రోజున అత్యధికంగా మద్యం విక్రయాలు సాగాయి. ఇక్కడ ఒక్కరోజు గరిష్టంగా రూ.9.5 లక్షల ఆదాయం సమకూరింది. తర్వాత స్థానాల్లో ఎచ్చెర్ల మండలం సీపన్నాయుడు పేట, బూర్జ మండలం కొల్లివలస రూ.తొమ్మిది లక్షల పైబడి అమ్మకాలు సాగినట్లు తెలుస్తోంది.



మద్యం అమ్మకాల వివరాలు		
తేదీ	ప్రస్తుత అమ్మకాలు (రూ.కోట్లలో)	2023లో అమ్మకాలు (రూ.కోట్లలో)
14	8.81	7.73
15	8.92	8.74
16	9.22	8.47
17	6.86	7.42
మొత్తం	33.82	32.35

గణనీయంగా పెరిగిన లిక్కరు అమ్మకాలు

పండగ సీజన్‌లో ఈ ఏడాది లిక్కరు అమ్మకాలు గణనీయంగా పెరిగాయి. గతేడాదితో పోలిస్తే 10.90 శాతం పెరిగాయి. పండగ నాలుగు రోజుల్లో గతేడాది 33,185 కేసుల లిక్కరును విక్రయించగా, ఈ ఏడాది 36,801 కేసులు అమ్ముడుపోయాయి. భోగి రోజుల భారీగా పెరిగాయి. ముక్కనుమ రోజు మాత్రం తగ్గాయి. గతేడాది భోగి రోజున 8,331 కేసులు అమ్ముడుపోగా, ఈ ఏడాది 9,983 కేసులు (19.83 శాతం) అమ్మకాలు సాగాయి. సంక్రాంతి రోజున గతేడాది 8,739 కేసులు విక్రయించగా, ఈ ఏడాది 9,763 కేసులు (అదనంగా 11.72 శాతం) అమ్ముడయ్యాయి. కనుమ రోజున గతేడాది 8,497 కేసులు అమ్ముడుపోగా, ఈ ఏడాది 9,559 కేసులు (12.50 శాతం) విక్రయించారు. ముక్కనుమ రోజున గతేడాది 7,618 కేసులు విక్రయించగా, ఈ ఏడాది 7,496 కేసుల అమ్మకాలు సాగి 1.60 శాతం మేర తగ్గాయి.

తగ్గిన బీరు అమ్మకాలు

పండగ సీజన్‌లో ఈ సంవత్సరం బీరు అమ్మకాలు 2.5 శాతం మేర తగ్గాయి. పండగ నాలుగు రోజుల్లో కలిపి గతేడాది 16,392 కేసులు అమ్ముడుపోగా, ఈ ఏడాది 15,982 కేసులను విక్రయించారు. భోగి రోజున గతేడాది 2,912 కేసులు అమ్ముడుపోగా, ఈ ఏడాది 3,390 కేసులు (అదనంగా 16.41 శాతం) విక్రయించారు. సంక్రాంతి రోజున గతేడాది 4,684 కేసుల బీరు అమ్మకాలు సాగగా, ఈ ఏడాది మాత్రం 4,234 కేసులు (9.61 శాతం తగ్గుదల) విక్రయాలు సాగాయి. గతేడాది కనుమ రోజున 4,784 కేసులు అమ్ముడుపోగా, ఈ ఏడాది 5,283 కేసులు (అదనంగా 10.43 శాతం) విక్రయించారు. ముక్కనుమ రోజున బీరు అమ్మకాలు భారీగా పడిపోయాయి. గతేడాది 4,012 కేసుల బీరు అమ్మగా, ఈ ఏడాది 3,075 కేసులు (23.35 శాతం తగ్గుదల) మాత్రం అమ్మకాలు సాగాయి.

అమ్మకాల పెరుగుదలకు కారణాలు ఇవే...

మద్యం అమ్మకాలు ఈ ఏడాది పెరగడానికి బెల్టు షాపులు బాగా దోహదపడ్డాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. గతేడాదితో పోలిస్తే దుకాణాల సంఖ్యలోనూ పెద్దగా పెరుగుదల లేదు. గతేడాది 186 దుకాణాలు ఉంటే ప్రస్తుతం 192 షాపులు ఉన్నాయి. బెల్టుషాపులపై చూసీచూడనట్లు వ్యవహరించాలని ప్రభుత్వం నుంచి అంతర్గతంగా మౌఖిక ఆదేశాలు వచ్చినట్లు తెలుస్తోంది. మద్యం నిల్వలు భారీగా పట్టుబడితే తప్ప కేసులు పెట్టొద్దని సూచించినట్లు సమాచారం. దీంతో యథేచ్ఛగా బెల్టుషాపుల్లో మద్యం విక్రయాలు సాగాయి. మరోవైపు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (ఎస్ఇబి) అధికారుల చర్యలూ ఫలించాయి. నాటుసారా తయారీని అరికట్టడంతో ప్రత్యామ్నాయం లేక దానిపై ఆధారపడిన వారంతా ప్రభుత్వ మద్యం సేవించడంతో అమ్మకాల పెరుగుదలకు దోహదపడినట్లు తెలుస్తోంది.

ధాన్యం కొనుగోళ్లలో అక్రమాలను అరికట్టాలి

రైతుసంఘం జిల్లా కార్యదర్శి కె.మోహనరావు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

ధాన్యం కొనుగోళ్లలో అక్రమాలను అరికట్టి, రవాణా ఛార్జీలను రైతుల ఖాతాల్లో వెంటనే జమ చేయాలని ఎపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి కె.మోహనరావు డిమాండ్ చేశారు. నగరంలోని రైతుసంఘం కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతుల ధాన్యాన్ని రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినా, మిల్లర్లు 80 కేజీలకు బదులు 82 నుంచి 85 కేజీల వరకు తీసుకుంటున్నారని, తేమశాతం ఎక్కువగా చూపించి ధర తగ్గిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రవాణా ఛార్జీలు, ధాన్యం దించడానికి బస్తాకు రూ.15 నుంచి రూ.17 వరకు రైతుల నుంచి వసూలు చేస్తున్నారని చెప్పారు. దీనివల్ల బస్తా ధాన్యం మిల్లుకు చేరవేతకు రైతుకు రూ.150 వరకు ఖర్చవుతుందని తెలిపారు. ఈ ఛార్జీలను ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో సాగవుతున్న జీడి పంటకు గిట్టుబాటు ధర ప్రకటించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతులు పది నెలలుగా పోరాడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. పలాస పర్యటనకు వచ్చిన సిఎం జగన్మోహన్ రెడ్డి దృష్టికి జీడి రైతుల సమస్యలను తీసుకెళ్లినప్పుడు అమరావతి వస్తే చర్చించి రైతులకు న్యాయం చేస్తామని హామీనిచ్చారని గుర్తుచేశారు. నెల రోజులు గడిచినా అధికారులు అపాయింట్‌మెంట్ ఇవ్వకుండా, రైతుల సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం స్పందించి ధర ప్రకటించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం రైతు సంఘం జిల్లా నూతన అధ్యక్షునిగా పొందూరు చందరరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో సంఘ జిల్లా ఉపాధ్యక్షులు కె.కొండయ్య, బి.వాసుదేవరావు, కె.పుణ్యవతి, టి.నందోడు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మోహనరావు

21 నుంచి లెనిన్ శత వర్ధంతి సభలు

సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

మార్క్సిస్టు మేధావి లెనిన్ శత వర్ధంతి సభలను ఈనెల 21 నుంచి నిర్వహించనున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భవిరి కృష్ణమూర్తి తెలిపారు. నగరంలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రపంచంలోనే తొలి సోషలిస్టు విప్లవాన్ని సాధించిన మహా విప్లవ నేత కామ్రేడ్ లెనిన్ శత వర్ధంతిని పురస్కరించుకుని ఏడాది పొడవునా పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 21న జిల్లావ్యాప్తంగా వర్ధంతి సభలు నిర్వహించాలన్నారు. కమ్యూనిస్టు అభిమానులు, శ్రేయోభిలాషులు, ప్రగతిశీలవాదులు, ప్రజలు ఈ కార్యక్రమాల్లో పాల్గొని నివాళులు అర్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రపంచంలోనే మొట్టమొదటి శ్రామికవర్గ రాజ్యం సోవియట్ యూనియన్‌ను సాధించిన ఘనత లెనిన్ నాయకత్వానికి దక్కిందన్నారు. అసమానతలు లేని సోషలిస్టు సమాజ నిర్మాణానికి లెనిన్ పునాదులు వేశారని కొనియాడారు. పెట్టుబడిదారీ దోపిడీకి విరుగుడు సోషలిజమేనని ఆచరణలో రుజువు చేశారని చెప్పారు. ప్రజల సంపద కార్పొరేట్ పాలవుతున్న ప్రస్తుత కాలంలో లెనిన్ ఆవశ్యకత మరింత పెరిగిందన్నారు. యువత బంగారు భవిష్యత్‌కు దారిచూపే భారతదేశ అభ్యున్నతికి లెనిన్ సిద్ధాంతం మార్గదర్శకమవుతుందని తెలిపారు. 21న సిపిఎం జిల్లా కార్యాలయంఓ నిర్వహించే లెనిన్ వర్ధంతి సభకు సిపిఎం రాష్ట్ర నాయకులు సిహెచ్.నర్సింగరావు పాల్గొంటారని, అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

సమావేశంలో మాట్లాడుతున్న గోవిందరావు

చెక్‌పోస్టుల వద్ద ముమ్మర తనిఖీలు

ప్రజాశక్తి - శ్రీకాకుళం

ఎన్నికల నేపథ్యంలో సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద ముమ్మర తనిఖీలు నిర్వహించాలని ఎస్‌పి జి.ఆర్ రాధిక పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయ సమావేశ మందిరంలో గత నెలలో జిల్లాలో నమోదైన గ్రేవ్ కేసులైన ప్రాపర్టీ, హత్య, అత్యాచార, ఎస్‌సి, ఎస్‌టి, పోక్సో కేసులు తదితర వాటిపై సర్కిల్ వారీ పోలీసు అధికారులతో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మద్యం, నగదు అక్రమ తరలింపు లేకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవాలన్నారు. అప్రమత్తంగా ఉంటూ ప్రతి వాహనాన్నీ తనిఖీ చేయాలని ఆదేశించారు. స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది సంయుక్తంగా క్షేత్రస్థాయిలో దాడులు చేపట్టాలన్నారు. అపరిష్కృతంగా ఉన్న తీవ్రమైన (గ్రేవ్) నేరాల్లో సమగ్ర దర్యాప్తుతో కేసుల్లో పురోగతి సాధించాలన్నారు. ప్రాపర్టీ కేసుల్లో కచ్చితమైన ఆధారాలతో దర్యాప్తు చేయాలన్నారు. కేసుల నమోదు, దర్యాప్తు, నిందితుల అరెస్టు, ఛార్జిషీట్ దాఖలు వరకు సమగ్ర విచారణ చేయాలని సూచించారు. రాత్రి గస్తీని బలోపేతం చేసి అధికారులు తరువుగా తనిఖీలు నిర్వహించాలన్నారు. ముఖ్య కూడళ్లు, బ్యాంకులు, వ్యాపార సముదాయాల వద్ద సిసి కెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సమావేశంలో ఎఎస్‌పి జె.తిప్పేస్వామి, డిఎస్‌పిలు డి.బాలచంద్రారెడ్డి, వై.శృతి, నాగేశ్వర రెడ్డి, ఎస్.వాసుదేవ్, సిహెచ్.జి.వి ప్రసాదరావు, సిఐలు పాల్గొన్నారు.

అందరికీ ఎపిక్ కార్డులు

ఓటర్ల జాబితా జిల్లా ప్రత్యేక పరిశీలకులు జె.శ్యామలరావు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

ఓటర్ల తుది జాబితాను ఈనెల 22న విడుదల చేయనున్నట్లు ఓటర్ల జాబితా జిల్లా ప్రత్యేక పరిశీలకులు జె.శ్యామలరావు వెల్లడించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఇఆర్‌ఒలు, ఎఇఆర్‌ఒలతో గురువారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఓటర్ల తుది జాబితాను అందరు ఓటర్లు పరిశీలించుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఓటర్లకు ఎపిక్ కార్డులు శతశాతం అందాలన్నారు. ఆ దిశగా జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పలు రాజకీయ పార్టీల నుంచి వచ్చిన ఫిర్యాదులకు తీసుకున్న చర్యలను తెలియజేయాలన్నారు. జిల్లాలోని పోలింగ్ కేంద్రాల వద్ద మరుగుదొడ్లు, విద్యుత్, తాగునీరు వంటి మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. తొలగింపులు, చేర్పులకు సంబంధించి ఎవరైనా బల్క్‌గా దరఖాస్తులు ఎవరైనా ఇచ్చినా అలాంటి వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

సమస్యలు ఉంటే తెలియజేయాలి

ఇన్‌ఛార్జి కలెక్టర్ ఎం. నవీన్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద ఇప్పటివరకు మరుగుదొడ్లు, విద్యుత్, ర్యాంప్స్, తాగునీరు, తదితర సౌకర్యాలు లేకపోతే తక్షణమే ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రీ సర్వే త్వరితగతిన చేపట్టాలన్నారు. మండలాల్లో సమస్యలుంటే సంబంధిత ఆర్‌డిఒల ద్వారా తెలియజేయాలని ఆదేశించారు. సమావేశంలో టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్ కమర్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు, ఆర్‌డిఒలు ఎస్.భరత్ నాయక్, సిహెచ్.రంగయ్య, ఉప కలెక్టర్లు బి.పద్మావతి, జి.జయదేవి, తహశీల్దార్లు, ఉప తహశీల్దార్లు పాల్గొన్నారు.

బిఆర్ఎయు విసి రజని బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - ఎచ్చెర్ల

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ ఐదో వైస్ ఛాన్సలర్‌గా కె.రజని గురువారం బాధ్యతలు చేపట్టారు. ఆమె మూడేళ్ల పాటు విసిగా కొనసాగనున్నారు. 1994లో ఆంధ్రా యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా నియమితులై పలు హోదాల్లో పనిచేసి 2019 నవంబరులో ఉద్యోగ విరమణ పొందారు. ప్రస్తుతం కేంద్ర మానవ వనరుల మంత్రిత్వ శాఖ పరిధిలోని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫిలాసఫికల్ రీసెర్చ్‌లో ఫెలోగా, విజయనగరం జెఎన్‌టియు పాలకమండలి సభ్యురాలిగా కొనసాగుతున్నారు. బిఆర్ఎయు తొలి మహిళా విసిగా బాధ్యతలు స్వీకరించిన రజనికి వర్సిటీ రిజిస్ట్రార్ బి.అడ్డయ్య, టి.కామరాజు, వర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్.రాజశేఖరరావు, సిడిసి డీన్ పి.సుజాత, ఆయా విభాగాల సమన్వయకర్తలు, అధ్యాపకులు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరిట ఏర్పడిన ఈ వర్సిటీని ప్రగతిపథంలో నడిపేందుకు కృషి చేస్తానన్నారు. అందరి సహకారంతో ఉన్నత విద్యారంగంలో బిఆర్ఎయుకు మరింత గుర్తింపు తీసుకొస్తానని తెలిపారు. బాధ్యతల స్వీకరణకు ముందు వర్సిటీలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు.

చట్టబద్ధంగానే సమ్మె

షోకాజ్ నోటీసులకు అంగన్వాడీల సమాధానాలు

ప్రజాశక్తి - శ్రీకాకుళం యంత్రాంగం

నాలుగేళ్లుగా సమస్యల పరిష్కారానికి పలురకాలుగా ప్రభుత్వానికి మొరపెట్టుకున్నా స్పందించకపోవడంతో చట్టబద్ధంగా సమ్మె చేపట్టినట్లు అంగన్వాడీలు స్పష్టం చేశారు. ఐసిడిఎస్ అధికారులు ఇచ్చిన షోకాజ్ నోటీసులకు అంగన్వాడీలు గురువారం సమాధాన లేఖలను అందజేశారు. శ్రీకాకుళం నగరంలోని అర్బన్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శన చేపట్టిన అనంతరం సిడిపిఒకు సమాధాన లేఖలను అందజేశారు. అంగన్వాడీల సమ్మె సమంజసమైందని తెలిపారు. 38 రోజులుగా సమ్మె చేస్తున్నా ముఖ్యమంత్రి అంగన్వాడీలపై నిర్లక్ష్యంగా వ్యవహరించడం దారుణమన్నారు. అంగన్వాడీల న్యాయమైన సమస్యలపై సమ్మె చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం చర్చల పేరుతో కాలయాపన చేస్తోందని విమర్శించారు. మహిళలనీ చూడకుండా ఎస్మా చట్టాన్ని ప్రయోగించిందన్నారు. ఉద్యోగాల నుంచి తొలగిస్తామని నోటీసులు ఇచ్చిందన్నారు. అంగన్వాడీలపై అధికారుల బెదిరింపులు ఆపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం.ఆదినారాయణమూర్తి, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కె.కళ్యాణి, ఎస్.చిట్టితల్లి, కె.జ్యోతి తదితరులు పాల్గొన్నారు. గారలో కొల్లివలస కూడలి నుంచి ఐసిడిఎస్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి షోకాజ్ నోటీసులకు సమాధాన లేఖలను అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎ.మహాలక్ష్మి, అంగన్వాడీ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు జె.కాంచన, రుక్మిణి, పద్మలత తదితరులు పాల్గొన్నారు. ఎచ్చెర్లలో సమ్మె శిబిరం నుంచి ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయానికి ర్యాలీగా చేరుకుని సమాధాన లేఖలను అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు, అంగన్వాడీ యూనియన్ నాయకులు యు.శారద, లలిత, బి.కనకం, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. రణస్థలంలో ఐసిడిఎస్ కార్యాలయం వద్ద ధర్నా అనంతరం నోటీసులకు సమాధాన పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు కె.సుజాత తదితరులు పాల్గొన్నారు. ఆమదాలవలసలో ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయ అధికారులకు సమాధాన లేఖలను అందజేశారు. అంతకుముందు సమ్మె శిబిరాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భవిరి కృష్ణమూర్తి, సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్.అమ్మన్నాయుడు సందర్శించి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎమ్.లత, అంగన్వాడీ యూనియన్ నాయకులు బి.జ్యోతిలక్ష్మి ఎస్.రమణమ్మ తదితరులు పాల్గొన్నారు. బూర్జలో అంగన్వాడీల సమ్మెకు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కె.నాగమణి సంఘీభావం తెలిపారు. అనంతరం ఐసిడిఎస్ అధికారులకు సమాధాన లేఖలను అందజేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు జ్యోతి, నాగమణి, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు. పలాసలో సమ్మెకు సిఐటియు పూర్వ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.గోవిందరావు, ప్రగతిశీల కార్మిక సంఘం నాయకులు కె.పురుషోత్తం, పుచ్చ దుర్యోధన తదితరులు సంఘీభావం తెలిపారు. అనంతరం ఐసిడిఎస్ అధికారులకు సమాధాన లేఖలను అంగన్వాడీలు అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.గణపతి, అంగన్వాడీ యూనియన్ నాయకులు ఎం.మంజుల, బి.సునీత, కె.జ్యోతి, బి.చామంతి తదితరులు పాల్గొన్నారు. కోటబొమ్మాళిలో ఐసిడిఎస్ పిఒ చింతాడ హైమావతికి షోకాజ్ నోటీసులకు సమాధాన లేఖలను అంగన్వాడీలు అందజేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.సుధ తదితరులు పాల్గొన్నారు. కొత్తూరులో ఐసిడిఎస్ పిఒ విమలకుమారికి సమాధాన లేఖలను అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు సిర్ల ప్రసాద్, అంగన్వాడీ యూనియన్ నాయకులు జలజాక్షి, కె.లక్ష్మి, రజని తదితరులు పాల్గొన్నారు. ఇచ్ఛాపురంలో ఐసిడిఎస్ పిఒ నాగరాణికి సామూహికంగా సమాధాన లేఖలను ఇవ్వడంతో ఆమె తీసుకునేందుకు నిరాకరించారు. దీంతో ఆమెకు, అంగన్వాడీల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. చివరకు అంగన్వాడీలు ప్రాజెక్టు కార్యాలయం గోడలకు సమాధాన లేఖలను అంటించి వెళ్లిపోయారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎస్.లక్ష్మీనారాయణ, అంగన్వాడీ యూనియన్ నాయకులు హైమ, బాలామణి తదితరులు పాల్గొన్నారు. టెక్కలిలో ఐసిడిఎస్ అధికారులకు సమాధాన లేఖలను అందించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎన్.షణ్ముఖరావు, అంగన్వాడీ యూనియన్ నాయకులు రమణమ్మ, సుజాత, పద్మావతి, రమ తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : గోడలకు సమాధానాల లేఖలను అంటిస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT SRIKAKULAM.
O.S 497/2021

Between:
Thuralla Bhogesu ...Plaintiff
And:
Boddana Chinnavadu ...Defendant

To,
Defendant :-
Boddana Chinnavadu, S/o TataRao, residing at Boddanapeta village. h/o Sreekuramam. Gara mandal, srikakulam District.

పై నెంబరు దావాలో మీకు నోటీసులు సర్వీస్ గానందున పేపర్ పబ్లికేషన్ ద్వారా నోటీసు నిమిత్తం **తేది 22-01-2024న** వాయిదా యున్నది గనుక సదరు వాయిదాకు మీరు స్వయంగా గాని లేదా అడ్వకేటు ద్వారా గాని కోర్టుకు పై **తేదిన ఉదయం 10:30 గం॥లకు** హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియ పరుచు కొనవలెను. లేనియెడల మీపరోక్షమున విచారించి తీర్మానించడమగునని యిందు మూలంగా తెలియజేయడమైనది.

T. SIVA PRASAD RAO
ADVOCATE,
SRIKAKULAM.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE AT SRIKAKULAM.
E.P.599/2019 IN A.R.C.141/2015

BETWEEN:
M/s Shriram City Union finance Ltd., having its Registered office at 123, Angappa Naiken street, Chennai and having its Administrative office At 3-6-478, 4 floor Anand Estates Liberty road, Himayathnagar, Hyderabad, having its branch Office at Palasa represented by its GPA, KV Ramana Rep by its G.Suresh ...Decree Holder
AND
CH. SRINIVASA RAO & OTHERS ...Judgement Debtor
R1. Ch.Srinivasa Rao, S/o Ch. Simmaaiah, Hindu, Aged 45 Years, R/o Door No 1-118B, Kistappapeta Village, Singupuram, Srikakulam Dist.
R2. Ch.V.Laxmanarao, S/o Ch. Simmaaiah, Hindu, Aged 40 Years, R/o Door No 1-118-B, Kistappapeta Village, Singupuram, Srikakulam Dist.
R3. P.Sreedhar, S/o Late Laxminarayana, Hindu,Aged 42 Years, R/o Regulapadu Village, Kotabommali Mandalam, Srikakulam Dist

వేలం ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా, ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని పై నెంబరు అమలులో అవార్డు సొమ్ము, వడ్డీ మరియు ఇతర ఖర్చులు రాబట్టే నిమిత్తం పైన ఉదహరించిన న్యాయస్థానంలో తేది 05-02-2024 ఉదయం గం॥ 10.30 ని॥ల నుండి సాయంత్రం 5 గం॥ల మధ్య కాలంలో బహిరంగంగా వేలం వేయబడును. కావున కావలసినవారు ఆ సమయంలో వేలంలో పాల్గొన వచ్చునని ఇందుమూలంగా తెలియపర్చడమైనది.

PETITION SCHEDULE FILED BY THE DECREE HOLDER MOST RESPECTFULLY SHOWETH AS FOLLOWS:

Item No.1 : Srikakulam District , Srikakulam Sub - District , Srikakulam Mandalam Singupuram Village and Panchayat dry lands covered by **S.No 134/1 an extent of a.c 0.49, cents or 0.196 hectors out of Ac 0.89 cents** eastern side bounded by : **East:**Wet Land of Shaike Meera, **South:**Water flowing canal and thereafter gorga leading of Bairenagulapeta, **West:** Wet Land of Nakka Narasayya & Nakka Appala Naidu, **North:** Water Flowing Canal
AMINE VALUE : Rs. 30,00,000/-

Item No.2: Srikakulam District , Srikakulam Sub - District, Srikakulam Mandalam Srikakulam Municipality, Old Srikakulam Ward , Arasavilli Village accounts Kallepalli Road, **R.S No 456/1,2&3, S.No 462/2, T.S.No 462/1,2&3 and T.S.No 464/1** part approved the layout by srikakulam municipality **R.C No 3642/2007/G1 AND VUDA** revised **LP No 18/2010/V Plot No.2 Vacant Site measuring 259.25 sq yards or 216.766 sq meters** bounded by **East:**Plot No.01 vacant site, **South:**Plot No 3 vacant site, **West:** 40' wide layout road, **North:** 40' wide layout road.
AMINE VALUE : Rs. 30,00,000/-

Item No.3: Srikakulam District, Srikakulam Sub - District , Srikakulam Mandalam Srikakulam Municipality ,Old Srikakulam Ward , Arasavilli Village accounts Kallepalli Road, **R.S. No 456/1,2&3, S.No 462/2, T.S.No 462/1,2&3 and T.S.No 464/1** part approved the layout by srikakulam municipality **R.C.No 3642/2007/G1 and VUDA revised LP No 18/2010/V Plot No.1** Vacant Site measuring **258.32 sq yards or 215.989 sq meters** bounded by **East:** Site of Gunda Appala Suryanarayana, **South:**Plot No 3 vacant site, **West:** Plot No 2 vacant site, **North:** 40' wide layout road.
AMINE VALUE : Rs. 30,00,000/-

DHR value : 20,00,000/- Amine Value : 30,00,000/-
Hearing date : 05-02-2024 Further Hearing date : 12-02-2024

MANCHU JANARDHANA RAO, Advocate
Jami Thota, Visakha 'A' Colony, Srikakulam Town & Dist.
Ph. No : 9849178948, 9704986271 9866509590, 9849824246

జనరల్ నోటీసు
మహారాజశ్రీ శ్రీకాకుళం ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి వారి దివ్య సముఖమునకు
IP. 21/2023

Between: **Lotti Ranga,** S/o.Someswara Rao, Hindu aged about 26 years, R/o.Door No.4-28-901, Anguru veedhi, Hiramandalam village and mandal, Srikakulam district ...PETITIONER
And:
1. Gudla Govinda Rao, S/o.Satyanarayana, Hindu aged about 48 years, proprietor of Sri Sai Manikanta Traders, Door No.5-35, Andhavarapu street, Hiramandalam village and mandal, Srikakulam district.
2. Kotni Tirumala, S/o.Late Bheemudu, Hindu aged about 40 years, proprietor of Sri Shiridi Sai Traders, door No.9-68, Andhavarapu street, Hiramandalam village and mandal, Srikakulam district.
3. Billasonti Chandra, S/o.Mallesh, Hindu aged about 35 years, R/o.Door No.4-3, Opposite Bajaj showroom, Srikakulam road, Kotturu village and mandal, Srikakulam district.
4. Bandaru Raju, S/o.Late Ramesh, Hindu aged about 35 years, R/o.Door No.7-35, Girijala street, Hiramandalam village and mandal, Srikakulam district.
5. Boorle Usharani, D/o.Late Guruvulu, Hindu aged about 30 years, R/o.Door No.8-23, Gandhinagar, Hiramandalam village and mandal, Srikakulam district.
6. Janapala Karuna, W/o.Manmadharao, Hindu aged about 35 years, R/o.Door No.1-5,Subhalai colony, Muliveedhi, Hiramandalam village and mandal, Srikakulam district.
7. Pilli Manoj, S/o.Dalayya, Hindu aged about 30 year, R/o.Door No.3-53, Medara veedhi, Hiramandalam village and mandal, Srikakulam district.
8. Kotni Uma, S/o.Venkatesam, Hindu aged about 50 years, R/o.Door No.7-8, Brahmana veedhi, Hiramandalam village and mandal, Srikakulam district.
9. Voonna Venkata Ramana, S/o. KrishnaRao, Hindu aged about 42 years, R/o.Doors No.4-65, Korada street, Hiramandalam village and mandal, Srikakulam district.
10. Simhadri Vasu, S/o.Venkatesam, Hindu aged about 42 years, R/o.Door No.6-63, Periki veedhi, Hiramandalam village and mandal, Srikakulam district.
11. Tamada Ganesh, S/o.Rajarao, Hindu aged about 40 years, R/o.Door No.5-7, Lotti veedhi, Hiramandalam village and mandal, Srikakulam district.
12. Simhadri Uday, S/o.Govinda, Hindu aged about 32 years, R/o.Door No.55-8, main road, Hiramandalam village and mandal, Srikakulam district.
13. Karanam Vykuntarao, S/o.Guruvulu, Hindu aged about 50 years, R/o.Door No.2-5, Chorlangi village, Hiramandalam mandal, Srikakulam district.
14. Kanti Bhanu, W/o.Koti, Hindu aged about 42 years, R/o.Door No.7-3, Gandhinagar street, Hiramandalam village and mandal, Srikakulam district.
15. Tamalapudi Anil, S/o.Lotchareddi, Hindu aged about 28 years, R/o.Door No.34-5, Opposite Old APGBV bank, Hiramandalam village and mandal, Srikakulam district ...RESPONDENTS

జనరల్ నోటీసు

పై నెంబరు గల పిటిషన్ లో పిటిషనర్ తనను ఇన్ సాల్వెంట్ పర్సన్‌గా డిక్లేర్ చెయ్యమని దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో ఎవరికైన ఎట్టి అభ్యంతరములున్నచో **తే॥ 06-02-2024 ఉ 10:30 ని॥ లకు పైన తెలిపిన కోర్టు యందు** మీరు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరై తెలియజేయవలెను లేనియడల మీ పరొక్షమందు తీర్మానించబడును.

డి.టి. మణి చందన్
అడ్వకేట్, అరసవిల్లి, శ్రీకాకుళం
సెల్ : 8919146438.

పోటీలను ప్రారంభిస్తున్న ప్రసాదరావు, ఇమ్మన్యుయల్‌రాజు

క్రికెట్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - కవిటి

సామాజిక సేవలో రాష్ట్ర వ్యాప్తంగా కీలక పాత్ర పోషిస్తున్న ఎస్‌జిఎఫ్ సంస్థ ఇప్పుడు గ్రామీణ క్రీడాకారుల ప్రోత్సాహం కోసం క్రికెట్ పోటీలు ఏర్పాటు చేయడం అభినందనీయమని విశ్రాంత డిఎస్‌పి ఎస్.వి.ప్రసాదరావు, ఇచ్ఛాపురం సిఐ ఇమ్మాన్యుయల్ రాజు అన్నారు. ఎస్‌జిఎఫ్ ఆధ్వర్యాన మండలంలోని వింధ్యగిరిలో జిల్లాస్థాయి క్రికెట్ పోటీలను గురువారం ప్రారంభించారు. అనంతరం వీరు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా పోటీలతో క్రీడాకారుల్లో ప్రతిభ వెలుగులోకి వస్తుందన్నారు. అనంతరం జరిగిన పోటీలో ధర్మపురం జట్టుపై శిలగాం జట్టు విజయం సాధించింది.

'బెంతు ఒరియాలు జిల్లాలో లేరు'

టెక్కలి : జిల్లాలో బెంతు ఒరియాలు లేరని, కవిటి మండలంలో బెంతుఒరియా ధ్రువీకరణ పత్రాల కోసం రిలే నిరాహార దీక్ష చేస్తున్న వారంతా వద్దీ కులస్తులని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాబ యోగి స్పష్టం చేశారు. ఈ విషయమై గురువారం ఏపి హైకోర్టు కౌంటర్ ద్వారా ట్రైబల్ వెల్ఫేర్ ప్రిన్సిపాల్ సెక్రటరీకి తెలియజేశామని తెలిపారు. జిల్లాలో బెంతుఒరియాలో లేరని కమిటీలు, సర్వేలు తేల్చారని అన్నారు. పశ్చిమబెంగాల్, ఒడిశా రాష్ట్రాల్లోని బెంతుఒరియాతో ఇక్కడి చేపట్టిన అధ్యయనంలో స్పష్టమైందన్నారు. గతంలో ఐటిడిఎలో విధులు నిర్వర్తించిన ఐఎఎస్‌లకు వినతిపత్రాలు అందించామని, పలు కేసులు విచారణలోనూ, పెండింగ్‌లోనూ ఉన్నాయని అన్నారు. కవిటి మండలంలో నిరాహార దీక్ష చేస్తున్న వారంతా వద్దీలని, బిసి-ఎకు చెందిన వారని అన్నారు. జిల్లా అధికారులు స్పందించి బెంతుఒరియాలు లేరని స్పష్టం చేయాలని కోరారు. ఈయనతో పాటు మండల ఉపాధ్యక్షులు బెజ్జి కృష్ణ, జన్ని అనిరుద్దుడు, దాలయ్య, మన్మథరావు, నీలయ్య పాల్గొన్నారు.

టిడిపిలో పలువురు చేరిక

పలాస: పలాస టిడిపి కార్యాలయంలో గురువారం గిరిజనులు టిడిపిలో చేరారు. మందస మండలం చిన్న కోష్ఠకు చెందిన గిరిజనులు టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష సమక్షంలో టిడిపిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో గిరిజనులకు అన్యాయం చేసిందని ఆరోపించారు. కార్యక్రమంలో మందస మండల టిడిపి నాయకులు బావన దుర్యోధన, లబ్బ రుద్రయ్య, రట్టి లింగరాజు, దాసరి తాతారావు, జి.కె.నాయుడు, కట్ట దుర్యోధన, సవర కేశవ, మనోజ్, సవర రనజిత్ పాల్గొన్నారు.

శ్రీకాకుళం అర్బన్ : నగరంలో ఐజ ప్రాంతానికి చెందిన వ్యాపారి, వైసిపి నాయకులు రెడ్డి చిరంజీవి, ఆయన కుమారులు శివనారాయణ, రామకృష్ణనాయుడుతో పాటు ఆ ప్రాంతానికి చెందిన పలువురు టిడిపిలో చేరారు. గురువారం మంగళగిరి పార్టీ కార్యాలయంలో జాతీయ అధ్యక్షులు చంద్రబాబు, రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీ కండువాలు వేసిన చంద్రబాబు పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ విజయం కోసం శ్రమించాలని చంద్రబాబు పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఎంపి రామ్మోహన్ నాయుడుతో పాటు మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి పాల్గొన్నారు.

బడుగుల ఆశాజ్యోతి ఎన్‌టిఆర్

ఇచ్ఛాపురం : విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎమ్మెల్యే అశోక్

ఆమదాలవలస : మాట్లాడుతున్న కూన రవికుమార్

పలాస : రక్తదాన శిబిరాన్ని పరిశీలిస్తున్న గౌతు శిరీష

ప్రజాశక్తి - ఇచ్ఛాపురం

ప్రజల్లో రాజకీయ చైతన్యం తీసుకొచ్చిన ఘనత మాజీ సిఎం ఎన్.టి.రామారావుకే దక్కిందని ఎమ్మెల్యే బెందాళం అశోక్ అన్నారు. ఈ ఎన్‌టిఆర్ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో టిడిపి నేతలు కాళ్ల ధర్మారావు, సాలీనా ఢిల్లీ యాదవ్, నంధిక జాని, కాళ్ల జయదేవ్, దక్కత ఢిల్లీరావు, ఆశి లీలారాణి, లోపింట పద్మనాభం, శాడి సహదేవారెడ్డి, కామేశ్వరరావు, పి.తవితయ్య, జానకిరావు పాల్గొన్నారు.

ఆమదాలవలస : తెలుగుజాతి బతికున్నంత వరకు వారి గుండెల్లో ఎన్‌టిఆర్ చిరస్మరణీయుడుగా నిలుస్తారని టిడిపి జిల్లా అధ్యక్షుడు కూన రవికుమార్ అన్నారు. గురువారం ఎన్‌టిఆర్ 28వ వర్ధంతి సందర్భంగా పట్టణంలో పారిశ్రామికవాడ వద్ద ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళ్లర్పించారు. ముందుగా రవికుమార్ రక్తదానం చేశారు. స్వచ్ఛందంగా 30 మంది పాల్గొని రక్తదానం చేశారు. అనంతరం వారికి ప్రశంసాపత్రాలను పంపిణీ చేసారు. కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్న రవికుమార్ ఒక్కసారిగా అస్వస్థతకు గురయ్యారు. రక్తదాన శిబిరంలో ఉన్న వైద్య సిబ్బంది రవికుమార్‌ను పరిశీలించి వెంటనే జిల్లా కేంద్రంలోని కిమ్స్ ఆస్పత్రికి తరలించారు. అక్కడి వైద్యులు పరీక్షలు నిర్వహించి ప్రాథమిక వైద్యం అందించి కొద్దిసేపటి తరువాత ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేయడంతో ఆయన ఇంటికి చేరుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాద్, టిడిపి నాయకులు ఆనెపు రామకృష్ణ, నూకరాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ తమ్మినేని గీతా సాగర్, శివ్వాల సూర్యనారాయణ, అంబల్ల రాంబాబు, చిగురుపల్లి రామ్మోహన్ పాల్గొన్నారు.

కవిటి: స్థానిక బస్టాండ్ కూడలిలోని ఎన్‌టిఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే బెందాళం అశోక్ పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం కవిటి ప్రభుత్వాస్పత్రిలో రక్తదాన శిబిరం నిర్వహించారు. స్వయంగా రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. కార్యక్రమంలో నాయకులు పొందల కృష్ణారావు, బెందాళం రమేష్, సీపాన రమణ, లోళ్ల శ్రీను, పుల్లట సంతోష్, బాసు దేవ్‌రౌలో, సంతోష్ పట్నాయక్, రంగా రౌలో, పుల్లట రాజు తదితరులు పాల్గొన్నారు.

నరసన్నపేట : పట్టణంలోని ఎన్‌టిఆర్ చిల్డ్రన్ పార్క్ వద్ద ఉన్న మాజీ సిఎం ఎన్.టి.రామరావు విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో బిసి సంఘ నాయకులు ధర్మాన తేజ్‌కుమార్, జల్లు చంద్రమౌళి, బైరి భాస్కరరావు, బేవర రాము, కత్తిరి వెంకటరమణ, శిమ్మ చంద్రశేఖర్, మిరియాపల్లి వెంకటప్పలనాయుడు, లుకలాపు రాంబాబు, చిట్టి సింహాచలం, వి.రాజేంద్రనాయుడు పాల్గొన్నారు.

పలాస : రక్తదానం రక్తదానం చేయడం ద్వారా మరొకరి ప్రాణం కాపాడుతుందని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష అన్నారు. పలాస టిడిపి కార్యాలయం ఆవరణలో ఎన్‌టిఆర్ వర్ధంతి సందర్భంగా కాశీబుగ్గ బస్టాండ్ ఆవరణలో ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం శ్రీకాకుళం రెడ్‌క్రాస్ సొసైటీ, టిడిపి ఆధ్వర్యాన చేపట్టిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ మేరకు 220 మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త యార్లగడ్డ వెంకన్న చౌదరి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పి.విఠల్‌రావు పాల్గొన్నారు.

టెక్కలి : పట్టణంలోని ఎన్‌టిఆర్ విగ్రహాలకు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు బగాది శేషగిరి, మాజీ ఎంపిపి మట్ట సుందరమ్మ, మహిళా అధ్యక్షులు మెండ దమయంతి, హనుమంతు రామకృష్ణ, చాపర గణపతి, పోలాకి షణ్ముఖరావు, మామిడి రాము, కోళ్ల లవకుమార్, దల్లి ప్రసాద్‌రెడ్డి, రెయ్యి ప్రీతీష్‌చంద్, మల్లిపెద్ది మధులు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు.

మెళియాపుట్టి : మండలంలోని పెద్దపద్మాపురంలో ఉన్న ఎన్‌టిఆర్ విగ్రహానికి సర్పంచ్ మాలతి జయలక్ష్మి, ప్రతినిధి మాలతి శ్రీధర్, మాజీ సర్పంచ్ ఉర్లాన రుక్మందరరావు, ఉర్లాన వసంతరావులు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు.

కంచిలి: కంచిలిలోని ఎన్‌టిఆర్ విగ్రహానికి టిడిపి నాయకులు మాదిన రామారావు, మాదిన ప్రదీప్, ఎం.ఎ.పట్నాయక్, టి.వి.రమణ, మద్రిపాటి పూర్ణ, సనపల కామేష్, బొడ్డు అప్పారావు, బి.కొరయ్య, బి.హరిబాబు, జగదీష్ పట్నాయక్, ఎం.కేశవరావులు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు.

కోటబొమ్మాళి: స్థానిక బస్టాండ్ వద్ద ఉన్న ఎన్‌టిఆర్ విగ్రహానికి టిడిపి రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం స్థానిక ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ అధ్యక్షులుకింజరాపు హరివరప్రసాద్, నియోజకవర్గ మహిళా అధ్యక్షులు పూజారి శైలజ, ఎఎంసి మాజీ చైర్మన్ వెలమల విజయలక్ష్మి కామేశ్వరరావు, సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షులు గొండ లక్ష్మణరావు పాల్గొన్నారు.

రణస్థలం: స్వర్గీయ నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో ఆయన విగ్రహానికి టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు పూలమాల వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో మండల నాయకులు పిషిణి జగన్నాథం నాయుడు, పైడి ఆప్పాడ దొర, పిషిణి ఆసిరినాయుడు, హరి, మండపాక కనకరావు, డిజిఎం ఆనందరావు పాల్గొన్నారు.

లావేరు: ఎన్‌టిఆర్ వర్ధంతి సందర్భంగా లావేరు కూడలిలో ఉన్న ఎన్‌టిఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలతో నివాళ్లర్పించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ముప్పిడి సురేష్, ఎచ్చెర్ల మాజీ ఎఎంసి చైర్మన్ యినపకుర్తి తోటయ్యదొర, బాసిన ప్రకాశరావు, నాయకులు లంకలపల్లి జగన్నదొర, శ్రీను, మాజీ జెడ్‌పిటిసి త్రినాథ్ పాల్గొన్నారు

అలాగే చిలకపాలెంలో కిమిడి రామ్ మల్లిక్ నాయుడు ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని రక్తాదానం చేశారు. అలాగే పేదలకు దుస్తులు, పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎచ్చెర్ల టిడిపి అధ్యక్షుడు బెండి మల్లేశ్వరరావు, ముప్పిడి సురేష్, యినపకుర్తి తోటయ్యదొర, లంక శ్యాం, కనకరావు, సర్పంచ్ రౌతు శ్రీనువాసురావు పాల్గొన్నారు.

శ్రీకాకుళం అర్బన్: స్వర్గీయ ఎన్‌టిఆర్ 28వ వర్ధంతి కార్యక్రమాన్ని టిడిపి నాయకులు నిర్వహించారు. నగరంలో పలు కూడళ్లలో ఎన్‌టిఆర్ విగ్రహాలకు నివాళ్లర్పించారు. ఏడు రోడ్ల కూడలివద్ద పేదలకు బట్టలు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నగర టిడిపి అధ్యక్షులు మాదారపు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి చిట్టి నాగభూషణం, తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శింతు సుధాకర్, అధికార ప్రతినిధి ముద్దాడ కృష్ణమూర్తినాయుడు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు చిట్టి మోహన్, పిఎంజె బాబు, బొణిగి భాస్కరరావు, రూరల్ మండల పార్టీ అధ్యక్షులు సీర రమణ, గార మండలపార్టీ ప్రధాన కార్యదర్శి జల్లు రాజీవ్ పాల్గొన్నారు.

నగరంలోని ఏడు రోడ్లు కూడలి వద్ద ఎన్‌టిఆర్ 28వ వర్ధంతిని పురస్కరించుకొని సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు గొండు శంకర్ ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు అంబటి లక్ష్మి రాజ్యం, పాండ్రంకి శంకర్, ఇప్పిలి తిరుమలరావు, రెడ్డి శంకర్, ముకళ్ల శ్రీను, మాజీ ఎంపిపి గుండ భాస్కరరావు, గొండు వెంకట రమణమూర్తి, బుర్రి మధు పాల్గొన్నారు.

లావేరు : రక్తదాన శిబిరాన్ని పరిశీలిస్తున్న రామ్ మల్లిక్ నాయుడు

శ్రీకాకుళం అర్బన్ : నివాళ్లర్పిస్తున్న టిడిపి నాయకులు

రణస్థలం : విగ్రహం వద్ద నివాళ్లర్పిస్తున్న టిడిపి నాయకులు

కోటబొమ్మాళి : విగ్రహం వద్ద నివాళ్లర్పిస్తున్న టిడిపి నాయకులు

విగ్రహావిష్కరణతో అంబేద్కర్‌కు సముచిత స్థానం

విగ్రహం వద్ద నివాళ్లర్పిస్తున్న మంత్రి ధర్మాన

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

విజయవాడ కేంద్రంలో ముఖ్యమంత్రి దార్శనికతతో అంబేద్కర్ విగ్రహాన్ని నెలకొల్పారని, ఈ విగ్రహం ఏర్పాటుతో ఆయనకు ప్రజల మనసుల్లో సముచిత స్థానం దక్కేందుకు దోహదపడుతుందని రెవిన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు పేర్కొన్నారు. గురువారం విజయవాడ విగ్రహ ఆవిష్కరణను పురస్కరించుకుని ప్రభుత్వం నిర్వహిస్తున్న సామాజిక సమతా సంకల్ప మహోత్సవం నగరంలో రెవిన్యూ అతిధిగృహం కూడలి వద్ద బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడలో నెలకొల్పిన అంబేద్కర్ విగ్రహం ప్రపంచంలోనే అతిఎత్తు గల స్టీల్, ఇత్తడి లోహాలతో తయారుచేయడం జరిగిందన్నారు. శుక్రవారం ఆవిష్కరించనున్న ఈవిగ్రహం ప్రజల హృదయాల్లో నిలిచి పోతుందన్నారు. ఇన్‌ఛార్జి కలెక్టర్ ఎం.నవీన్ హాజరై మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా అన్నివర్గాల వారి హక్కుల కోసం, అభ్యున్నతి కోసం పాటుపడిన అంబేద్కర్ అందరివాడన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, అధికారులు వేర్వేరుగా హాజరై నివాళ్లర్పించారు.

ప్రపంచంలోనే అత్యున్నత రాజ్యాంగాన్ని రూపొందించిన అంబేద్కర్ నిర్దేశించిన సామాజిక, న్యాయమార్గంలో ప్రతిఒక్కరూ నడవాలని ఇన్‌ఛార్జి కలెక్టర్ ఎం.నవీన్ అన్నారు. విజయవాడలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ నేపథ్యంలో సామాజిక సమతా సంకల్పం కార్యక్రమాన్ని అంబేద్కర్ ఆడిటోరియంలో గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ ఉప సంచాలకులు విశ్వ మోహన్ రెడ్డి, డిఐపిఆర్ఒ కె.చెన్నకేశవరావు, బిసి కార్పొరేషన్ గడ్డెమ్మ, డ్వామా పీడీ చిట్టిరాజు పాల్గొన్నారు.

ఏడి'పింఛన్'

ప్రజాశక్తి - బూర్జ

పింఛన్ మంజూరు చేసి ఆదుకోండి మహాప్రభో అని 75 ఏళ్ల వృద్ధురాలు వేడుకుంటుంది. మండలంలోని అన్నంపేట గ్రామానికి చెందిన మజ్జి అమ్మన్నమ్మ అనే వృద్ధురాలు పింఛను మంజూరు కోసం ప్రజాప్రతినిధులను, ఉన్న తాధికారులను వేడుకుంటుంది. ఈమె భర్త మజ్జి అప్పన్న నాలుగేళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. అప్పటినుంచి పింఛను మంజూరు కోసం అధికారుల చుట్టూ తిరుగుతూనే ఉంది. అయినప్పటికీ పింఛను మంజూరు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. తనకు ఇద్దరు కుమారులు ఉండగా ఒక కుమారుడు బతుకు తెరువు కోసం హైదరాబాద్ వలస వెళ్లిపోగా, రెండో కుమారుడు ఇటీవల మృతి చెందాడని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. నిరాదారులైన తనను పేదరికం ఒకవైపు, వృద్ధాప్యం మరోవైపు తీవ్రంగా వేధిస్తుందని వాపోయింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తనకు పింఛను మంజూరు చేసి ఆదుకోవాలని కోరింది.

అభ్యర్థిస్తున్న వృద్ధురాలు

షర్మిల రాకతో కాంగ్రెస్‌కు పూర్వవైభవం

శ్రీకాకుళం అర్బన్: రానున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని పిసిసి ప్రధాన కార్యదర్శి పైడి నాగభూషణం అన్నారు. నగరంలో ఇందిరావిజ్ఞాన్ భవన్‌లో గురువారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర మాజీ సిఎం, దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి కుమార్తెగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బాధ్యతలు చేపట్టే అన్ని అర్హతలు వైఎస్ షర్మిలకు ఉన్నాయన్నారు. రాష్ట్రంలో వైఎస్ జగన్ పాలనలో అంతా తాత్కాలికమేనని ఒక్క శాశ్వత పథకాన్ని ప్రవేశపెట్టలేదన్నారు. ఈ నెల 21న ఇడుపులపాయలో షర్మిల ప్రమాణస్వీకారం చేయనున్నాయని తెలిపారు. అనంతరం రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలిగా నియమితులైన కెవిఎల్‌ఎస్ ఈశ్వరి, మత్స్యకార సంఘ జిల్లా ఉపాధ్యక్షులుగా నియమితులైన పి.రమేష్‌ను సన్మానించారు.

ట్రాఫిక్ నిబంధనలపై కౌన్సెలింగ్

శ్రీకాకుళం అర్బన్ : యువకులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న డిఎస్‌పి ప్రసాదరావు

శ్రీకాకుళం : ట్రాఫిక్ నిబంధనలు ఎవరు ఉల్లంఘించిన కఠిన చర్యలు తప్పవని, యువత త్రిబుల్ రైడ్ చేయడం వలన రోడ్డు ప్రమాదాలు సంభవిస్తాయని ట్రాఫిక్ డిఎస్‌పి ప్రసాదరావు అన్నారు. గురువారం ఏడురోడ్లు కూడలి వద్ద ఎస్‌పి ఆదేశాల మేరకు వాహనాలు తనిఖీ చేపట్టారు. త్రిబుల్ రైడింగ్, వాహన ధ్రువపత్రాలు లేని వారిని గుర్తించారు. ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ యువత ట్రాఫిక్ నిబంధనలు పాటించడం లేదని, వారి పరివర్తన కోసం కౌన్సిలింగ్ నిర్వహించి ట్రాఫిక్ నిబంధనలు తెలియజేస్తున్నామన్నారు. యువత వాహనాలు నడిపే సమయంలో ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలన్నారు. ట్రాఫిక్ నిబంధనల ప్రకారం వాహన నడుపుతామని, ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్త వహిస్తామని యువకులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈయనతో పాటు ట్రాఫిక్ ఎస్ఐ హరికృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

కొత్తూరు : మండలంలోని పారాపురం వద్ద రహదారి ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిఐ ఆర్.వేణుగోపాలరావు గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్, లైసెన్స్, ఇన్సూరెన్స్ తప్పనిసరిగా ఉంచుకోవాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడపరాదన్నారు. కారు డ్రైవర్లు సీటు బెల్టు తప్పనిసరిగా పెట్టుకోవాలన్నారు. వాహనాలు అతివేగంగా నడపరాదన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ ఎ.అహ్మద్, సిబ్బంది పాల్గొన్నారు.

కుల ధ్రువీకరణ పత్రం జారీ చేయాలి

ఇచ్ఛాపురం : ఆందోళన చేస్తున్న బెంతు ఒరియాలు

ప్రజాశక్తి - కవిటి

ఏళ్ల తరబడి గుర్తింపులేని జాతిగా మిగిలిపోతున్న బెంతు ఒరియాలు ఇంకెన్నాళ్లు వివక్ష ఎదుర్కోవాలని బెంతు ఒరియాలు ప్రశ్నించారు. తమ సమస్యల పరిష్కారం కోసం గత 22 రోజులుగా రిలే నిరాహారదీక్షలు చేస్తున్న వీరు గురువారం కవిటి కొత్తూరు పెట్రోల్ బంకు వద్ద భారీ బైక్ ర్యాలీ ప్రారంభించారు. అనంతరం కవిటి, ఇచ్ఛాపురం, కంచిలి చేరుకుని అక్కడ తహశీల్దార్లకు వినతిపత్రాలు అందజేశారు. తమ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించి, తమ బిడ్డల భవిష్యత్‌కు బాటలు వేయాలని కోరారు. అదేవిధంగా కవిటి బస్టాండులో జరుగుతున్న రిలే నిరాహారదీక్షలో ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్, ఎంపిపి ప్రతినిధి కడియాల ప్రకాష్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు పూడి లక్ష్మణరావు, పొందల కృష్ణారావు, బెందాళం రమేష్, పూడి ప్రసాదరావు, ఎన్ని అశోక్, కొర్రాయి వాసుదేవ్ తదితరులు పాల్గొని తమ సంఘీభావం ప్రకటించారు.

ఇచ్ఛాపురం : బెంతుఒరియా కులస్తులకు కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని కోరుతూ తహశీల్దార్ కార్యాలయం ధర్నా చేపట్టారు. ముందుగా పట్టణంలో ర్యాలీలు, మానవహారం చేపట్టారు. సమాచారం అందుకున్న పట్టణ ఎస్ఐ గోవిందరావు, కవిటి ఎస్ఐ రాము ఆధ్వర్యాన పోలీస్ సిబ్బంది భారీగా చేరుకొని బందోబస్తు ఏర్పాటు చేశారు. అనంతరం తహశీల్దార్ గురుప్రసాద్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో శివ బిసాయి, మోహన్ బిసాయ్, రజనీ కుమార్ దోలయి, సుమన్ బిశాయి, బృందావన్ బిసాయి, మేఘనాథ్ పాల్గొన్నారు.

వడ్డీ రీయింబర్స్‌మెంట్‌కు రూ.2.57 కోట్లు విడుదల

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్లు నిర్మిస్తున్న వారికి పావలా వడ్డీకే రుణాలు అందిస్తూ ఆపై వడ్డీ భారాన్ని చెల్లించే వడ్డీ రీయింబర్స్‌మెంట్ పథకం కింద జిల్లాలో 23,948 మందికి రూ.2.57 కోట్లు విడుదల చేశారు. కలెక్టరేట్‌లో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఇన్‌ఛార్జి కలెక్టర్ ఎం.నవీన్ నమూనా చెక్కును విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 62,463 మంది లబ్ధిదారులైన పలు స్వయం సహాయక సంఘాల్లోని మహిళలు తమ ఇంటి నిర్మాణం కోసం రూ.35 వేలు వంతున రుణాన్ని తీసుకున్నారని, వారిలో తొలి దశలో 23,948 మందికి వడ్డీ రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. మిగిలిన వారికి రెండో దశలో అందజేయనున్నట్లు చెప్పారు. ఇంటి నిర్మాణానికి యూనిట్‌కు రూ.1.80 లక్షలు వంతున ప్రభుత్వం చెల్లిస్తోందన్నారు. పావలా వడ్డీకే రూ.35వేలు వంతున బ్యాంకు రుణం అందించడం ద్వారా మరికొంత లబ్ధి చేకూరుతుందని చెప్పారు. వడ్డీ భారం పడకుండా ప్రభుత్వం చెల్లిస్తోందన్నారు. కార్యక్రమంలో గృహనిర్మాణ సంస్థ పీడీ గణపతిరావు, ఇఇ పి.రఘురాం, డిఇఇలు కె.అప్పారావు, జి.రమణమూర్తి పాల్గొన్నారు.

నమూనా చెక్కును అందజేస్తున్న జెసి నవీన్

పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

గార: మండలంలోని కళింగపట్నం కెజిజె కళాశాలలో 1998-99లో పదో తరగతి చదవిన పూర్వ విద్యార్థులు గురువారం ఆత్మీయంగా కలిశారు. 25 ఏళ్ల తరువాత వివిధ రంగాల్లో స్థిరపడ్డ వారు ఆనందంగా కలుసుకున్నారు. ఆనాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పి.లక్ష్మణరావు, రామారావు, పి.దశరథ, ప్రదీప్‌కుమార్, ఎన్.శ్రీనివాసరావు, సుధారాణి పాల్గొన్నారు.

కలుసుకున్న పూర్వ విద్యార్థులు

సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి

దుస్తులను పంపిణీ చేస్తున్న చంద్రిక

టెక్కలి రూరల్: సేవా దృక్పథంతో స్వచ్ఛంద సంస్థలు సేవా కార్యక్రమాలతో పాటు ప్రజలను చైతన్యవంతం చేసే బాధ్యతను భుజాన వేసుకోవాలని జిల్లా విశ్రాంతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రోణంకి రామచంద్రరావు అన్నారు. తథాగత సంఘమిత్ర ఛారిటబుల్ ట్రస్టు తృతీయ వార్షికోత్సవం సందర్భంగా టెక్కలి సిద్ధార్థ నగర్, లుంబిని ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మహిళలకు, పేదలకు దుస్తులు, మహిళా విద్యార్థులకు ఉచిత విద్య, భోజనం, వసతి ఏర్పాట్లు స్వయంగా చేసి చూపుతున్న ట్రస్టు చైర్మన్ పట్నాన చంద్రికను అభినందించారు. కార్యక్రమంలో శ్రీశయన కార్పొరేషన్ చైర్మన్ ప్రతినిధి చీపురు కృష్ణ, డి.వెంకటరావు, బి.చంద్రశేఖరరావు, పట్నాన సోమశేఖర్, పి.శ్రీనివాసరావు, సూర్యుడమ్మ, జి.లక్ష్మి, పి.పద్మ, మల్లిక పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధి ప్రణాళికలపై శిక్షణ

సోంపేట : పంచాయతీల వారీగా అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎంపిపి డాక్టర్ ఎం.దాసు కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం సర్పంచ్‌లతో, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. పంచాయతీల సమగ్ర అభివృద్ధికి, మౌలిక వసతుల, ఉపాధి అవకాశాల కల్పనకు అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేయాలని సూచించారు. ఈ నివేదికలను పంపించి పంచాయతీలకు అవసరమైన నిధుల మంజూరుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ బి.వెంకటరమణ, వెంకటేశ్వరరావు, మండల ఎఒ భాస్కరరావు పాల్గొన్నారు.

పోలాకి : మండలంలోని పంచాయతీ అభివృద్ధి పనులపై నిర్దిష్టమైన ప్రణాళికలు ఉండాలని మండల పరిషత్ ప్రత్యేక సలహారులు ముద్దాడ భైరాగినాయుడు సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్‌లతో, ఎంపిటిసిలతో, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2024-25 ఏడాదికి ప్రతి పంచాయతీలో ప్రజలకు అవసరమైన పనులు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. మీరు సూచించిన పనులకు అవసరమైన నిధులు మంజూరుకు కృషి చేస్తామని భరోసానిచ్చారు. వైస్ ఎంపిపి కోట అప్పారావు, సూపరింటెండెంట్ బి.సూర్యప్రకాశరావు పాల్గొన్నారు.

టెక్కలి రూరల్: టెక్కలి మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ అభివృద్ధిపై సర్పంచ్‌లకు, ఎంపిటిసిలకు ఎంపిడిఒ చింతాడ లక్ష్మీబాయి శిక్షణా తరగతులు నిర్వహించారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బందికి ఎఒ హెచ్.విరమణమూర్తిలు పలు అంశాలపై అవగాహన కల్పించారు.

నౌపడ: సంతబొమ్మాళి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ ఉమా సుందరి ఆధ్వర్యాన గ్రామాభివృద్ధి ప్రణాళికలపై మండలస్థాయి శిక్షణా తరగతులు నిర్వహించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో గ్రామ పంచాయతీలో చేపట్టబోయే పనులు, వాటి ప్రణాళిక, అమలు చేసే విధానంపై శిక్షణ ఇచ్చారు. రెండు రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణా తరగతుల్లో మండలంలోని సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

మెళియాపుట్టి : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్‌లకు, ఎంపిటిసిలకు పంచాయతీల అభివృద్ధి ప్రణాళికపై శిక్షణా తరగతులు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ పి.చంద్రకుమారి, ఎంపిపి ప్రతినిధి బి.ఉదయ్‌కుమార్, ఇఒపిఆర్‌డి తారకేశ్వరి, ఎంపిడిఒ ఇఒ తిరుపతి పట్నాయక్ పాల్గొన్నారు.

సోంపేట : మాట్లాడుతున్న ఎంపిపి దాసు

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

ఆమదాలవలస : పట్టణంలో 5వ వార్డు పరిధిలో సొట్టవానిపేట సమీపంలో టిజెఆర్ నగర్‌లో గురువారం సాయంత్రం స్థానికులు గుర్తు తెలియని మృతదేహాన్ని గుర్తించి పట్టణ పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ వై.కృష్ణ సిబ్బందితో అక్కడకు చేరుకొని స్థానికుల నుంచి వివరాలు సేకరించారు. గడచిన ఆరు నెలల నుంచి ఇదే ప్రాంతంలో భిక్షాటన చేస్తూ తిరిగేవాడని స్థానికులు తెలిపారు. దీనిపై ఎస్ఐ కృష్ణ కేసు నమోదు చేసి విఆర్ఒ సమక్షంలో శవ పంచనామ నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్రంలోని సర్వజన ఆస్పత్రికి తరలించారు.

భర్తపై భార్య ఫిర్యాదు

సంతబొమ్మాళి: తనపై ఇష్టారాజ్యంగా తిట్టి, చంపుతానని బెదిరించి కొట్టారని భర్త మూగి శివ, అత్తమామలు పోలారావు, శంకుతాలపై ఉమిలాడకు చెందిన శివ భార్య మూగి మానస సంతబొమ్మాళి పోలీసులకు గురువారం ఫిర్యాదు చేసింది. గర్భవతిగా ఉన్నప్పుడు ఇష్టారాజ్యంగా అత్తమామలు కొట్టేవారని, ఈ విషయమై భర్తకు చెప్పాగా... తనపైనే దాడిచేసి కొట్టారని ఆవేదన వ్యక్తం చేసింది. దీనిపై బాధితరాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్ఐ కె.మధుసూదనరావు తెలిపారు. అయితే తనపై అకారణంగా పోలీసులు కొట్టారని ఫిర్యాదుదారు మామ పోలారావు ఆరోపిస్తున్నారు. దీనిపై ఎస్ఐను వివరణ కోరగా... ఉమిలాడకు చెందిన మానస ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ నిమిత్తం గ్రామానికి వెళ్తే తనపై పొలారావు దురుసుగా ప్రవర్తిస్తూ.. చేయి చేసుకున్నారని తెలిపారు.

లారీ నుంచి మంటలు

పలాస : మండలంలోని లక్ష్మీపురం టోల్ గేట్ సమీపంలో జాతీయ రహదారిపై ఐరన్ తీగల లోడుతో వెళ్తున్న లారీ గురువారం అగ్ని ప్రమాదానికి గురైంది. దీంతో లారీ నుంచి మంటలు రేగాయి. దీన్ని గమనించిన డ్రైవర్ లారీను పక్కకు నిలిపి వేశారు. విషయం తెలుసుకున్న 1033 నేషనల్ హైవే సిబ్బంది, పలాస అగ్నిమాపక సిబ్బంది శకటంతో వచ్చి మంటలను అదుపు చేశారు. లారీ బ్రేక్ సిస్టమ్స్ అధిక ఒత్తిడికి లోనై మంటలు చెలరేగాయని డ్రైవర్ తెలిపారు. ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.అయితే తనపై అకారణంగా పోలీసులు కొట్టారని ఫిర్యాదుదారు మామ పోలారావు ఆరోపిస్తున్నారు. దీనిపై ఎస్ఐను వివరణ కోరగా... ఉమిలాడకు చెందిన మానస ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ నిమిత్తం గ్రామానికి వెళ్తే తనపై పొలారావు అసభ్యంగా ప్రవర్తించారని తెలిపారు.

పూర్వ విద్యార్థుల ఆర్థికసాయం

వజ్రపుకొత్తూరు: తమతో చదువుకున్న స్నేహితుడికి తోటి మిత్రులు ఆర్థికసాయం అందించారు. గోవిందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1989-90 పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు గురువారం పూండిలో ఆత్మీయ సమ్మేళనం చేపట్టారు. ఈ సందర్భంగా తమతో చదువుకుని అంగవైకల్యంతో బాధపడుతున్న కానితివూరుకు చెందిన కణితి భాస్కరరావు కుటుంబాన్ని సత్కరించి రూ.15 వేలు ఆర్థిక సాయంతో పాటు రూ.ఐదు వేలు విలువగల దుస్తులను అందజేశారు. స్నేహితుడికి ఎప్పుడూ అండగా ఉంటామని అన్నారు. కార్యక్రమంలో మద్దిల హరినారాయణ, కీలు లోకనాథం, సరిత, శకుంతుల, పొందర వెంకటరావు, ఢిల్లీ, భీమారావు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు